విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు సెయింట్ పాట్రిక్స్ విద్యార్థి

విశాలాంధ్ర-రావుల పాలెం: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ క్రీడా మైదానంలో జిల్లా ఎస్‌జి ఎఫ్ఐ స్కూల్ గేమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్చరీ పోటీలలో సెయింట్ పాట్రిక్స్ స్కూల్ విద్యార్థి అండర్ 14 విభాగంలో పలివెల ఈషశ్రీ బ్రాంజ్ మెడల్ సాధించినట్లు కోచ్ అబ్బులు తెలిపారు. మెడల్స్ సాధించిన ఈషశ్రీను సెయింట్ పాట్రిక్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ సోలమన్ రాజారాజన్, స్పోర్ట్స్ సెక్రటరీ, బ్రదర్ ఫెలిక్స్ కుమార్, ఆర్చరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ జెఎన్ఎస్ గోపాలకృష్ణ, పి లక్ష్మణ్, జూనియర్ కోచ్ లక్ష్మీ సందీప్ కిరణ్, మార్షల్ ఆర్ట్స్ కోచ్ వెంకటలక్ష్మి తదితరుల అభినందించారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్లు

విశాలాంధ్ర-అనపర్తి: వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత 60 ఏళ్ళకే పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా మంజూరైన పెన్షన్లు పెన్షన్దారులకు ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి అందచేశారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకట రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి (ఎస్ ఎస్), సర్పంచ్, ఉప సర్పంచ్ వారా కుమారి,చిర్ల వీర్రాఘవరెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాసు, రాష్ట్ర భట్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టిరాజు, ఎంపీటీసీ కొండేటి భీమేష్ పాల్గొన్నారు.

చంద్రబాబును కాపాడుకుంటాం

విశాలాంధ్ర-కొవ్వూరు: ప్రాణాలను సైతం పెట్టి చంద్రబాబును కాపాడుకుంటామని కొవ్వూరు వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ ఆళ్ల హరిబాబు స్పష్టం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా కొవ్వూరులో ఆంజనేయస్వామి గుడి ఎదురుగా రిలే దీక్షలు కొనసాగుతున్నాయి . కొవ్వూరు నియోజకవర్గం దిసభ్య నాయకులు చౌదరి రామకృష్ణ ఆధ్వర్యంలో దీనిలో భాగంగా శుక్రవారం చాగలమండలం నుంచి మహిళలు నాయకుడు పెద్ద ఎత్తున ఈ శిబిరానికి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకో పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు ఈ శిబిరంలో ముప్పటి రాజు, వేమగిరి వెంకట్రావు, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ నిరసనలు అడ్డుకున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-అమలాపురం: అగ్రిగోల్డ్ రాష్ట్ర వ్యాప్తంగా ఛలో విజయవాడ మాస్ నిరసన దీక్ష పై జగన్ ప్రభుత్వం ఎక్కడి కక్కడ అగ్రిగోల్డ్ ఏజెంట్స్ & కస్టమర్ పోరాటాన్ని హౌస్ అరెస్టులు చేసి విజయవాడకు పోకుండా ఆపారు. దీనిని సిపిఐ జిల్లా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో అసలు ప్రజాప్రభుత్వం ఉన్నదా ఉంటే ప్రజా సమస్యలపై నిరసనలు పోలీస్ ద్వారా అణిచి వేయడం ఏమిటి ప్రభుత్వం ప్రజల గోడు పట్టక పోతే అది ప్రజా ప్రభుత్వం ఎట్లా అవుతుంది. కనుక జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమం చేపట్టిన అగ్రిగోల్డ్ కార్యకర్తలు అరెస్టు చాలా అన్యాయం, అప్రజాస్వామిక చర్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె సత్తిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అగ్రిగోల్డ్ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు కోసం భవిష్యత్ కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తున్నామని చెప్పారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-అయినవిల్లి: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వీరవల్లిపాలెం సర్పంచ్ సలాది బుచ్చిరాజు అన్నారు. స్థానిక ముద్రగడ నాగయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినాయక చవితినాడు మట్టి వినాయకుని ప్రతిమలను పూజించాలి, తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ప్రచారం చేస్తూ విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను శుక్రవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు-మట్టివినాయకుడే ముద్దు, కలిగించం కలిగించం-పర్యావరణానికి హాని కలిగించం అని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ బుచ్చిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అడబాల సత్యనారాయణ, ఎంఈఓ పిచ్చెట్టి శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముద్రగడ సూర్యభవాని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే చంద్రబాబు అక్రమ అరెస్ట్

విశాలాంధ్ర-జగ్గంపేట: సీఎం జగన్ ఓటమి భయంతోనే చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించరని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆరోపించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రోజుకో వినూత్న కార్యక్రమం జగ్గంపేట నియోజకవర్గంలో చేస్తున్నారు. శుక్రవారం జగ్గంపేట నియోజకవర్గంలోని 4 మండలాల నుంచి వందలాది మంది బీసీలు జగ్గంపేట చేరుకుని రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వారందరికీ జ్యోతుల నెహ్రూ పూల మాలలు నల్ల కండువాలు, వేసి దీక్షలో కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

జేసీఎస్ కాకినాడ జిల్లా కో-ఆర్డినేటర్‌గా ఒమ్మి రఘురామ్

విశాలాంధ్ర-జగ్గంపేట: వైసీపీ కాకినాడ జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్‌గా వైసీపీ సీనియర్ నాయకులు, వైఎస్ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ నియమితులు అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు వి విజయ సాయిరెడ్డి సంతకాలతో నియామక పత్రాలు అందాయని రఘురామ్ తెలిపారు.

వీరవల్లిపాలెంలో మండలస్థాయి ఆటలపోటీలు

విశాలాంధ్ర-అయినవిల్లి: మండలంలోని వీరవల్లి పాలెం ముద్రగడ నాగయ్య హైస్కూల్లో శుక్రవారం ఆడుదాం ఆంధ్రాలో ఆటపోటీలను ఆ గ్రామ సర్పంచ్ సలాది బుచ్చిరాజు ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వివిధ పాఠశాలలకు చెందిన బాలురకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అడబాల సత్యనారాయణ, ఎంఈవో శ్రీనివాస్, వివిధపాఠశాలల వ్యాయామ ఉపాద్యాయులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలి

విశాలాంధ్ర-సామర్లకోట: కేంద్ర ప్రభుత్వం చట్టాలను నిర్వీర్యం చేసి పేదలు, కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా మహాసభ సామర్లకోటలోని విశ్వబ్రాహ్మణ భవనంలో శుక్రవారం సీపీఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు హాజరయ్యారు. ఆవుల శేఖర్ మాట్లాడుతూ సాగుభూమి ఉపాధి పేదలకు దక్కేంతవరకు పోరాటం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, ఈనెల 25, 26, 27 తేదీలలో బాపట్లలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 22వ మహాసభ నిర్వహిస్తున్నామని, 25వ తేదీన సుమారు పదివేల మందితో ఊరేగింపు నిర్వహించి బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కార్మికులు భారీగా పాల్గొని పిలుపునిచ్చారు. మధు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెనించాలని అన్నారు. కాకినాడ జిల్లా సిపిఐ కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, పెద్దిరెడ్డి సత్యనారాయణ, ఎలిసెట్టి రామదాసు, పప్పు ఆదినారాయణ, కేసువరపు అప్పలరాజు తదితరులు మాట్లాడారు. జిల్లా మహాసభ ప్రారంభానికి ముందు ప్రజానాట్యమండలి కళాకారులు మడగల రమణ, సప్ప సూరిబాబు, బర్ల లక్ష్మీనారాయణ, అల్లూరి భద్రం, సప్త సూరిబాబు, నమ్మి సత్యనారాయణ విప్లవ గేయాలతో సభను పూర్వకలు ఊహించారు. ముందుగా బికేఎంయు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ కూలీలు, పలువురు ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు భారీగా పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-కొత్తపేట: క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, ఎంపీ చింత అనురాధ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలను ప్రభుత్వ విప్, శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, ఎంపీ చింతా అనురాధ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ ఆటల పోటీలు నందు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, త్రో బాల్, టెన్నికాయిట్, యోగ, అట్లాంటిక్ తదితర పోటీలను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ & స్టేట్ హెచ్ఎంఎఫ్‌డబ్ల్యు మెంబర్ గూడపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్(జాపి), అమూడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, ఎంపీపీ మార్గాన గంగాధర్, మండల వైసీపీ పార్టీ కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, జిల్లా వైసీపీ పార్టీ ఉపాధ్యక్షులు సాక జానకి రామ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నిడదవోలుకు సీఎం

విశాలాంధ్ర-నిడదవోలు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నిడదవోలు పట్టణంలో శనివారం నిర్వహించే రాష్ట్ర స్థాయి వైఎస్సార్ కాపు నేస్తం సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి నిడదవోలు టూరు షెడ్యూల్ ను జిల్లా కలెక్టర్ మాధవీలత తెలిపారు. జగన్ శనివారం ఉ. 9.30 గం.లకు తాడేపల్లి గుంటూరు జిల్లాలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రోడ్డు మార్గాన బయలు దేరి ఉ. 9.35 గం.లకు తాడేపల్లి హెలిప్యాడ్ చేరుకుంటారు. ఉ.9.40 గం.లకు తాడేపల్లి నుంచి హెలీకాప్టర్ లో బయలుదేరి ఉ. 10.10 గం.లకు తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు చేరుకుంటారు. అనంతరం ఉ.10.10 నుంచి 10.20 గం. వరకు ప్రజా ప్రతినిధులతో కలవడం జరుగుతుంది. అనంతరం ఉ.10.20 గం.లకు రోడ్డు మార్గాన రోడ్ షో చేసుకుంటూ ఉ.10.30 గం.లకు సెయింట్ అంబ్రోస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభా వేదికకు చేరుకుంటారు. అనంతరం ఉ. 10.35 నుంచి ఉ.12.05 గం.ల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు.మ.12.10 గం.లకు తిరిగి రోడ్డు మార్గాన హెలీప్యాడ్ చేరుకొని మ. 12.40 గం.ల వరకు స్థానిక నాయకులతో మాట్లాడతారు. అనంతరం మ. 12.45 గం.లకు హెలీకాప్టర్ లో బయలు దేరి మ. 1.25 గం.లకు తాడేపల్లి లోని ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. సభకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారుల సమన్వయతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

పవన్‌కు ధన్యవాదాలు

విశాలాంధ్ర-పిఠాపురంటౌన్: చంద్రబాబుపై ఎన్ని కుట్రలు చేసిన ఆయనను ఏమి చేయలేరని, కష్టకాలంలో తన మద్దతును తెలియజేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబును ఓదార్చిన పవన్ కళ్యాణ్‌కి టీడీపీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వర్మ పేర్కొన్నారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో పిఠాపురం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడికి ప్రజాబలం, దైవ బలం తోడు ఉండాలని ముఖ్య ఉద్దేశంతో స్థానిక కత్తులగూడెం మసీదులో ముస్లిం సోదరులతో కలిసి వర్మ ప్రార్థనలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులు జరపండి

విశాలాంధ్ర-పిఠాపురంటౌన్: వినాయక మండపాలు వద్ద సినిమా పాటలు, అశ్లీల నృత్యాలు తదితర కార్యక్రమాలు ప్రజలెవరు చేయవద్దని గణపతి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ చేసుకోవాలని విశ్వహిందూ పరిషత్ నాయకుడు వెంకటేశ్వరరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు. పిఠాపురంలో గణపతి నవరాత్రుల కార్యక్రమాన్ని సంబంధించి శ్రీ బాల గంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి ప్రతీ ఒక్కరూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, లక్ష్మణ్, సురేంద్రదత్తు, రాజశేఖర్, దడాల నాని, కొండేపూడి శివ, శ్రీనివాసు, అరిగెల ప్రసాద్, మోహన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అప్పగింత

విశాలాంధ్ర-కాకినాడ: కాకినాడలోని పర్లోవ పేటలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించిన టిడ్కో గృహాల సముదాయాన్ని లబ్ధిదారులకు శుక్రవారం పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా వారికి పట్టాలను అందించారు. కాకినాడ పర్లవపేటలో నిర్మించిన ప్లాట్లలో 4800కి గాను 1152 ప్లాట్లను లబ్ధిదారులకు అందించారు. ఈ ఏడాది డిసెంబర్ నెల నాటికి మౌలిక సదుపాయాలతో కలిగించి అందించనునట్లు మంత్రి సురేష్ తెలిపారు. శుక్రవారం ప్లాట్లను లబ్ధిదారులు అందించే కార్యక్రమాన్ని టిడ్కో, కాకినాడ నగరపాలక సంస్థ, మెప్మా, వివిధ బ్యాంకుల సహకారంతో నిర్మించిన ఫ్లాట్లను అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ముందుగా మాజీ సీఎం దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరాయ చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి సదుపాయాలను 30 కోట్లతో చేసామన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా కాకినాడ సిటీ నియోజకవర్గంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద 33 వేల పట్టాలను అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, టిడ్కో ఎండి చిత్తూరు శ్రీధర్, టిడ్కో చైర్మన్ జే ప్రసన్నకుమార్, డైరెక్టర్ కానూరు నాగేశ్వరి, టిట్కో ఈఈ పొట్ల రీట నగరపాల సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, టిడ్కో మేనేజర్ కే వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతో పొత్తు శుభ సూచకం

విశాలాంధ్ర-మండపేట: రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని టీడీపీతో ప్రయాణించడానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం శుభ సూచకమని మండపేట టీడీపీ కాపు నాయకులు వాదా ప్రసాదరావు, వుంగరాల రాంబాబు, జొన్నపల్లి సూర్యారావు, గుండు తాతరాజులు పేర్కొన్నారు. గొల్లపుంతలోని శుభమస్తు మండపంలో వాదా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ కాపు నాయకులు మాట్లాడారు. చంద్రబాబు నాయుడిని పరామర్శించడానికి రాజమహేంద్రవరం విచ్చేసిన ఆయన బాబు పరామర్శ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారన్నారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. భవిష్యత్తులో టీడీపీని కలుపుకుని ముందుకు వెళ్తామని చేసిన ప్రకటన యావత్ రాష్ట్రాన్ని ఆనంద డోలికల్లో ముంచెత్తిందన్నారు. అందులోనూ రాష్ట్రంలోని కాపులందరినీ మరింత ఆనందింపజేసిందన్నారు. టీడీపీ కాపు నాయకులు గడి రాంబాబు, సిద్దిరెడ్డి రామకృష్ణ, గనిశెట్టి వెంకటేశ్వరరావు (బాబి), మచ్చా నాగబాబు, సాధనాల చక్రపాణి, పెదపాటి సత్తిబాబు, యలమంచిలి శ్రీనివాస్, సుంకర శ్రీనివాస్, గనిశెట్టి వీర్రాజు, పిల్లా గణపతి, ఆకుల సత్తిబాబు, ఈలి తాతాజీ, గనిశెట్టి రామకృష్ణ, ఆరేటి మహేష్, ఆళ్ళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఓడిపోవడం ఖాయం

విశాలాంధ్ర-మండపేట: జనసేన, టీడీపీ పొత్తులతో రాష్ట్రంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని, ఈ సారి జరిగే ఎన్నికల్లో వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోయి జగన్ ఇంట్లో కూర్చొని చెక్క భజన చేసుకోవడం ఖాయమని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనల నేపథ్యంలో మండపేటలో కూడా టీడీపీ శ్రేణులు నిరసన దీక్షలు చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేసి ఆరంభించిన రిలే నిరాహారదీక్షలు మూడవ రోజుకు చేరాయి. కపిలేశ్వరపురం మండలం టీడీపీ శ్రేణులు శుక్రవారం ఈ దీక్షల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ల వారందరికీ పూల మాలలు వేసి దీక్షల్లో కూర్చోబెట్టారు. టీడీపీ నాయకులు అల్లూరి కృష్ణం రాజు, పుత్సల శ్రీనివాస్, కేపీ మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

ది ఒబెరాయ్ కార్పొరేట్ టవర్, బిల్డింగ్ నం.11, 1వ అంతస్తు, డీఎల్ఎఫ్ సైబర్ సిటీ, ఫేజ్-2,
గురుగ్రామ్-122002, హర్యానా, ఇండియా. ఫోన్ : +91 124 4958600, ఇ-మెయిల్ : sarfaesi.bmwfs@bmw.in

అనుబంధం-4-ఎ [నిబంధన 8(6) చూడుము]

స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు.

బీఎండబ్ల్యు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (ఇకపై "బీఎండబ్ల్యు ఫైనాన్షియల్ సర్వీసెస్"గా సూచించబడునది), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "సర్ఫేసీ చట్టం"గా సూచించబడునది) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (ఇకమీదట 'నిబంధనలు'గా సూచించబడునది) యొక్క నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో పేర్కొన్న మొత్తం బకాయిలను వడ్డీతో సహా తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారుకు పిలుపునిస్తూ 25.05.2022న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. అయితే బకాయిలు తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారు విఫలమవడంతో బీఎండబ్ల్యు ఫైనాన్షియల్ సర్వీసెస్ సర్ఫేసీ చట్టంలోని నిబంధనల్లోని సెక్షన్ 13(4) కింద 04.01.2023న ఈ కింద పేర్కొన్న ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది మరియు సెక్యూరిటీ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జి చేయబడిన ఈ కింద వివరించిన స్థిర ఆస్తిని **'ఎక్కడ ఉన్నది ఉన్నట్లు', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏమైనా'** ప్రాతిపదికపై బీఎండబ్ల్యు ఫైనాన్షియల్ సర్వీసెస్ అధీకృత అధికారి ద్వారా విక్రయించబడునని ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది.

రుణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు రాబట్టవలసిన బకాయి వివరాలు:

క్రమ సంఖ్య	రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు	రాబట్టవలసిన బకాయి మొత్తం (ఐఎన్ఆర్)
1)	**యశోద కృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్(రుణగ్రహీత)** సర్వే నం. 101, 102, 103, 2-4-1. స్వాయే హైవే 202, హైదరాబాద్ 500039. **కృష్ణప్రియ ఆటోమొబైల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,(సహ-రుణగ్రహీత1)** 4-151, ఏపీసీడ్స్ కార్పొరేషన్ పక్కన, ఎన్‌హెచ్-5, ప్రసాదంపాడు, కృష్ణా, ఏపీ-5211 08 రాధా మాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్,(సహ-రుణగ్రహీత2) 4-151, ఏపీసీడ్స్ కార్పొరేషన్ పక్కన, ఎన్‌హెచ్-5, ప్రసాదంపాడు, కృష్ణా, ఏపీ-5211 08 **రాధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, (సహ-రుణగ్రహీత3)** 7-2-ఎ5, సనత్‌నగర్ మెయిన్ రోడ్, సనత్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500018 **లీలాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, (సహ-రుణగ్రహీత4)** 164/1, ఎన్‌హెచ్-5 రోడ్, మర్రిపాలెం, మధురవాడ విశాఖపట్నం, ఏపీ-530041 మాగంటి సుబ్రహ్మణ్యం (సహ-రుణగ్రహీత5) 40-15-8/2 బృందావన్ కాలనీ లబ్బీపేట విజయవాడ, కృష్ణా, ఏపీ-520010 మాగంటి వెంకట శ్రీనివాస్,(సహ-రుణగ్రహీత& హామీదారు1) 40-15-8/2 బృందావన్ కాలనీ లబ్బీపేట విజయవాడ, కృష్ణా, ఏపీ-520010 మాగంటి వేణుగోపాల్,(సహ-రుణగ్రహీత7& హామీదారు2) 40-15-8/2 బృందావన్ కాలనీ లబ్బీపేట విజయవాడ, కృష్ణా, ఏపీ-520010 మాగంటి మధుసూదనశర్మ,(సహ-రుణగ్రహీత& హామీదారు3) హెచ్. నం. 60-4-4, టెక్నికల్ నగర్, సిద్ధార్థ కళాశాల వెనుక వైపు విజయవాడ, ఏపీ-520010 మాగంటి చంద్రమౌళి(సహ-రుణగ్రహీత9 &హామీదారు 4) 40-15-8/2 బృందావన్ కాలనీ లబ్బీపేట విజయవాడ, కృష్ణా, ఏపీ-520010 ఎస్. జానకి,(హామీదారు 5) డి.నం. 3-4-1013/29, రాజేంద్ర కాలనీ, కాచిగూడ జూనియర్ కళాశాల దగ్గర, బర్కత్‌పురా, హైదరాబాద్-500027 ఎం. శారద,(హామీదారు 6) 40-15-8/2 బృందావన్ కాలనీ, లబ్బీపేట్, విజయవాడ, కృష్ణ, ఏపీ-520010.	31.12.2022 నాటికి **రూ.11,83,36,226/-** (పదకొండు కోట్ల ఎనభైమూడు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) ప్లస్ దానిపై విధించబడిన వడ్డీ మరియు రుణగ్రహీతలు మరియు హామీదారుల నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన ఖర్చులు
2)	**రాధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, (రుణగ్రహీత)**7-2-ఎ5, సనత్‌నగర్ మెయిన్ రోడ్, సనత్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500018 **కృష్ణప్రియ ఆటోమొబైల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,(సహ-రుణగ్రహీత1)**4-151, ఏపీసీడ్స్ కార్పొరేషన్ పక్కన, ఎన్‌హెచ్-5, ప్రసాదంపాడు, కృష్ణా, ఏపీ-5211 08 రాధా మాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్,(సహ-రుణగ్రహీత2)4-151, ఏపీసీడ్స్ కార్పొరేషన్ పక్కన, ఎన్‌హెచ్-5, ప్రసాదంపాడు, కృష్ణా, ఏపీ-5211 08 **లీలాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్,(సహ-రుణగ్రహీత3)**164/1, ఎన్‌హెచ్-5 రోడ్, మర్రిపాలెం, మధురవాడ, విశాఖపట్నం, ఏపీ 530041 మాగంటిసుబ్రహ్మణ్యం,(సహ-రుణగ్రహీత4) 40-15-8/2 బృందావన్ కాలనీ, లబ్బీపేట విజయవాడ, కృష్ణా, ఏపీ-520010 మాగంటి వెంకట శ్రీనివాస్,(సహ-రుణగ్రహీత5 & హామీదారు1) 40-15-8/2 బృందావన్ కాలనీ, లబ్బీపేట విజయవాడ, కృష్ణా, ఏపీ-520010 మాగంటి వేణుగోపాల్,(హామీదారు 2) 40-15-8/2, బృందావన్ కాలనీ, లబ్బీపేట్, విజయవాడ, కృష్ణా, ఏపీ-520010 మాగంటి మధుసూధనశర్మ,(హామీదారు3) హెచ్. నం. 60-4-4, టెక్నికల్ నగర్, సిద్ధార్థ కళాశాల వెనుక వైపు విజయవాడ, ఏపీ-520010 మాగంటి చంద్రమౌళి(హామీదారు 4) 40-15-8/2 బృందావన్ కాలనీ లబ్బీపేట్, విజయవాడ, కృష్ణా, ఏపీ-520010 ఎస్.జానకి,(హామీదారు 5) డి.నం 3-4-1013/29, రాజేంద్ర కాలనీ, కాచిగూడ జూనియర్ కళాశాల దగ్గర, బర్కత్‌పురా, హైదరాబాద్-500027 ఎం.శారద, (హామీదారు 6)40-15-8/2 బృందావన్ కాలనీ లబ్బీపేట్, విజయవాడ, కృష్ణా, ఏపీ-520010	30.12.2022 నాటికి **రూ.4,61,38,166/-** (నాలుగు కోట్ల అరవై ఒక్క లక్షల ముప్పై ఎనిమిది వేల నూట అరవైఆరు రూపాయలు మాత్రమే) ప్లస్ దానిపై విధించబడిన వడ్డీ మరియు రుణగ్రహీతలు మరియు హామీదారులు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన ఖర్చులు

స్థిర ఆస్తి, రిజర్వు ధర, డిపాజిట్ చేయు ధరావత్తు సొమ్ము (ఈఎండీ), ఏదైనా ఉంటే తెలిసిన రుణభారాలు, విక్రయం యొక్క ఇతర వివరాలు ఈ కింది విధంగా:

క్రమ సంఖ్య	స్థిర ఆస్తి వివరాలు	రిజర్వు ధర (ఐఎన్ఆర్)	ఈఎండీ (ఐఎన్ఆర్)	ఈఎండీ సమర్పణకు చివరి తేదీ &సమయం	వేలం విక్రయం యొక్క తేదీ&సమయం	తనిఖీ తేదీ & సమయం	రుణ భారాలు
1.	శ్రీ మాగంటి సుబ్రహ్మణ్యం మరియు శ్రీ మాగంటి వెంకట శ్రీనివాస్ సొంత ఆస్తి: ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి, రాజానగరం మండలం, దివాన్ చెరువు గ్రామం, పాలచెర్ల శివారు, దీవాన్ చెరువు గ్రామపంచాయతీ వద్ద ఉన్న సవరించిన సర్వే నం.560/2బి లో భవనం మరియు అందులోని స్ట్రక్చర్స్‌తో పాటు ఎకరా 1.52 సెంట్లు లేదా 7357 చదరపు గజాలు (6151 చదరపు మీటర్లు) కొలత భూమి మొత్తంగా.	19,70,00,000/-	1,97,00,000/-	05.10.2023 (సా.05:00 గం.వరకు)	06.10.2023 (మ.01:00 నుంచి 02:00 గం.వరకు)	27.09.2023 (ఉ.10:00 గం. నుంచి మ.04:00 గం.)	తెలియదు

స్థిర ఆస్తి రిజర్వు ధర కన్నా తక్కువకు విక్రయించబడదు

సర్ఫేసీ చట్టం, 2002 కింద 15 రోజుల చట్టబద్ధ విక్రయ నోటీసు

పైన పేర్కొన్న బకాయి మొత్తాలను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుంచి 15 రోజుల్లోగా చెల్లించవలసిందిగా ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారు/తనఖాదారులకు నోటీసు ఇవ్వడమైనది. విఫలమైనట్లయితే బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సర్ఫేసీ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క రూల్ 8 & 9 ప్రకారం ఆస్తిని విక్రయిస్తుందని తెలియజేయడమైనది.

తేదీ: 16.09.2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశము: తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ — బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

స్టాట్యూటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1)ప్రకారం చట్టబద్ధ 15 రోజుల విక్రయ నోటీసు.

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు మరియు హామీదారుడు/ల రుణానికి సంబంధించి పైన పేర్కొన్న తేదీలో నిర్వహించే ఇ-వేలానికి సంబంధించి దీనిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(5) మరియు 8(6) దీనితో పాటు చదవదగిన రూల్ 9(1) కింద విక్రయ నోటీసుగా కూడా పరిగణించాలి.

షరతులు & నిబంధనలు:

ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మాత్రమే వేలం/బిడ్డింగ్ నిర్వహించబడును. దీని యొక్క వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనే ముందుగా దయచేసి వెబ్‌సైట్‌ను సందర్శించి షరతులు మరియు నిబంధనలను పొందవచ్చును లేదా శ్రీ మౌలిక్ శ్రీమాలి గారిని **9173528727** సెల్ నెంబరుపై/బల్‌ప్రీత్ సింగ్ బాత్రా గారిని **9654456771** సెల్ నెంబరుపై సంప్రదించాలి.

1) ఇ-వేలం "ఎక్కడ ఉన్నవి అక్కడ అలాగే" "ఏదైతే ఉన్నదో అదే విధంగా" మరియు "ఏదైతే ఎలా ఉన్నదో అలాగే" అనే ప్రాతిపదికన నిర్వహించబడును. అధీకృత అధికారికి ఉన్న సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు ఆస్తిపై ఎలాంటి తాకట్టు లేదు. ఏదేమైనప్పటికీ, ఔత్సాహిక వేలందారులు తాకట్టులకు సంబంధించి వారే స్వయంగా విచారణ జరుపుకోవాలి, వేలం నిర్వహించే ఆస్తుల యొక్క టైటిల్ యొక్క హక్కులు/క్లెయిమ్స్/బకాయిలకు సంబంధించి బిడ్ సమర్పణకు ముందుగా విచారణ జరుపుకోవాలి. థర్డ్ పార్టీ క్లెయిమ్స్/రైట్స్/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఎలాంటి బాధ్యత వహించరని తెలియజేయనైనది.
2) ఆసక్తి గల బిడ్డరుదారులు బిడ్ దాఖలుచేయుటకు ముందు ఆస్తి గురించి తనిఖీ చేసి మరియు తమంతటతాముగా సంతృప్తి చెందడం వారి బాధ్యతగా భావించగలరు. పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో అధీకృత అధికారి నుంచి వేలం కంటే ముందుగా 48 గంటల ముందుగా ఆస్తిని తనిఖీ చేసుకోవాలి. బిడ్డర్ల ద్వారా చట్టబద్ధమైన ప్రభుత్వ బకాయిలను అనగా ఆస్తి యొక్క పన్నులు, సేల్ టాక్స్, ఎక్సైజ్ సుంకాలు తదితరమైన బకాయిలను విద్యుత్ బకాయిలను, మెయింటెనెన్స్ ఛార్జీలను తదితరమైన వాటి గురించి ముందస్తుగా తెలుసుకోవాలి.
3) ఆస్తులను రిజర్వ్ ధర కంటే తక్కువ ధరకు విక్రయించడం జరగదు మరియు వేలంలో పాల్గొనే బిడ్డర్లు ఇ-వేలం కొనసాగుతున్న సమయంలో వృద్ధి చేసుకోవచ్చును. రిజర్వ్ ధర కంటే తక్కువగా కోట్ చేయబడిన బిడ్ తిరస్కరించబడును మరియు అప్పటికే చెల్లించిన ఇఎండి తిరిగి ఇవ్వకుండా జప్తు చేయబడుతుంది.
4) రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్టీజిఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ఫర్ ద్వారా బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క ఖాతాపై **(A/C No.00177 16069, IFSC: CITI0000002)** తేది: **05-10-2023** లేదా అంతకంటే ముందుగా ఔత్సాహిక బిడ్డర్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించిన ఇఎండిపై ఎలాంటి వడ్డీ ఇవ్వబడదు.
5) ఇఎండి చెల్లింపు జరిగిన తర్వాత, ఔత్సాహిక వేలందారులంతా దిగువ పేర్కొన్న డాక్యుమెంట్లను సమర్పించాలి. ఇ-మెయిల్ ఐడీ యొక్క వివరాలు: **sarfaesi.bmwfs@bmw.in & maulik.sharimali@auctiontiger.net**
ఎ) యుటిఆర్/ఆర్టీజిఎస్ యొక్క రిఫరెన్స్ నెంబర్/ నెఫ్ట్ యొక్క రిఫరెన్స్ నెంబర్ మరియు దీనితో పాటు రద్దు చేయబడిన చెక్కు ద్వారా ఇఎండి చెల్లింపు జరిగిన అక్నాలెడ్జ్‌మెంట్
బి) పాన్, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ యొక్క స్వీయ ధ్రువీకరణ ఫోటో కాపీలు
సి) బిడ్డర్ల యొక్క పేరు, చిరునామా, సంప్రదించాల్సిన నెంబర్, ఇ-మెయిల్ ఐడీ డి) ఆన్‌లైన్ ఇఎండి యొక్క రిఫండ్ కోసం బిడ్డర్ యొక్క ఖాతా వివరాలు
ఇ) ఒకవేళ బిడ్డర్ కార్పొరేట్ పర్సన్ అయి ఉన్నట్లయితే దీనికి మద్దతుగా సరైన బోర్డు తీర్మానం
6.తగిన పత్రాలతోపాటు బిఎండబ్ల్యు ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు ఇఎండి మొత్తం అందినట్లయితేనే ఆసక్తిగల బిడ్డరు ఇ-వేలంలో పాల్గొని బిడ్ సమర్పించేందుకు అనుమతించబడతారు. ఇఎండీ లేని బిడ్లు తిరస్కరించబడును.
7) ఔత్సాహిక బిడ్డర్లు వారి యొక్క పేర్లను **https://sarfaesi.auctiontiger.net** పై రిజిస్టర్ చేసుకోవాలి మరియు ఇ-వేలం కోసం యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. ఇఎండి లేకుండా వచ్చే బిడ్స్ తిరస్కరించబడతాయి.
8) వేలంలో విఫలమైన బిడ్డర్లకు వారు చెల్లించిన ఇఎండిని వేలం ముగిసిన తేదీ నుంచి 7 ఏడు రోజుల తర్వాత చెల్లించబడును.
9) పైన పేర్కొన్న ప్రకారం రిజర్వ్ ధర వద్ద ఇ-వేలం ప్రారంభించబడును. బిడ్డర్లు వారి యొక్క ఆఫర్ను రూ. 5,00,000/- దీని యొక్క తదనంతరం బిడ్లను పెంచబడును. ఇ-వేలం ముగిసే సమయానికి అత్యధిక మొత్తంలో బిడ్ సమర్పించే బిడ్డరు వేలంలో సఫలీకృతులైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా వేలంలో సఫలీకృతులైన బిడ్డరుకు విక్రయంలో సఫలీకృతులుగా ప్రకటించడం జరుగుతుంది.
10) సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా విక్రయ ధ్రువీకరణ జరిగిన 24 గంటల్లో వేలంలో సఫలీకృతులైన బిడ్డర్ విక్రయ మొత్తం నుంచి **(ఇఎండీలో కలుపుకొని) 25శాతం** చెల్లించాల్సి ఉంటుంది. **మిగతా 75శాతం మొత్తాన్ని విక్రయ ధర నుంచి లెక్కించి బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా విక్రయ ధ్రువీకరణ జరిగిన 15రోజుల లోపు చెల్లించాల్సి ఉంటుంది** లేదా అధీకృత అధికారిని సంప్రదించి ఇరువురి అంగీకారం మేరకు దీనికి సంబంధించిన కాలపరిమితిని పొడిగించవచ్చును. ఈక్రమంలో అధీకృత అధికారి యొక్క విచక్షణ అధికారం మేరకు నిర్ణయించబడును. ఒకవేళ మిగతా మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే అప్పటికే చెల్లించిన ఇఎండి అధీకృత అధికారి ద్వారా జప్తు చేయబడుతుంది. దీని కోసం అధీకృత అధికారి ఎలాంటి సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదు మరియు ఆస్తిని మరోసారి విక్రయించబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఈ క్రమంలో ఎలాంటి క్లెయిమ్లు ఉండవని గమనించాలి.
11) అన్ని రకాల ఛార్జీలు అనగా రవాణా ఖర్చులు, స్టాంప్ డ్యూటీలు, జీఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు తదితరమైనవి వేలంలో సఫలీకృతులైన బిడ్డర్లు మాత్రమే భరించాల్సి ఉంటుంది.
12) బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనేందుకు వారి యొక్క కార్యాలయం/ వారికి నచ్చిన ప్రదేశం నుంచి పాల్గొనవచ్చును. దీని కోసం అవసరమయ్యే ఇంటర్ నెట్ కనెక్షన్‌ను అతడు/ వారు మాత్రమే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అధీకృత అధికారి మరియు/లేదా సర్వీస్ ప్రొవైడర్, ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్వర్క్‌లో ఉత్పన్నమయ్యే సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ సరఫరాలో అంతరాయం తదితర సమస్యలకు బాధ్యత వహించరని తెలుసుకోవాలి.
13) పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి ప్రస్తుతం అధీకృత అధికారి యొక్క స్వాధీనంలో ఉన్నది. ఇ-వేలం విక్రయం ముగిసిన తర్వాత మరియు విక్రయించిన మొత్తం పొందిన తర్వాత, సెక్యూర్డ్ ఆస్తులను వేలంలో సఫలీకృతులైన బిడ్డర్‌కు అధీకృత అధికారి ద్వారా అందజేయడం జరుగుతుంది.
14) అధీకృత అధికారి ఎలాంటి బిడ్‌ను లేదా బిడ్లను అంగీకరించడం లేదా తిరస్కరించే అధికారం కల్గి ఉంటారు లేదా విక్రయాన్ని వాయిదా వేయడం/పోస్ట్ పోన్ చేయబడం/ రద్దు చేయడం/ విక్రయం యొక్క షరతులు మరియు నిబంధనల్లో మార్పులను చేపట్టడం వంటివి వేలం కంటే ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మరియు ఎలాంటి కారణం చూపకుండా మార్చుకునే అధికారం అధీకృత అధికారికి ఉన్నదని తెలియజేయనైనది. ఈక్రమంలో అధీకృత అధికారి యొక్క నిర్ణయమే తుది నిర్ణయం మరియు అందరూ పాటించాల్సి ఉంటుంది.
15) సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే ఆస్తులను ఎలాంటి చార్జీలు లేకుండా తాకట్టులేకుండా విక్రయించబడును.
16) ఎలాంటి ఛార్జ్, ఆస్తిపై హక్కు, తాకట్టు, ఆస్తి పన్నులు లేదా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు లేదా ఆస్తులకు సంబంధించి చెల్లించాల్సిన బకాయిలకు సెక్యూర్డ్ క్రెడిటార్ ఎలాంటి బాధ్యత వహించరని తెలియజేయనైనది.
17) ఆస్తులకు సంబంధించి చట్టబద్ధమైన ఎలాంటి అప్పులు లేవు. తదనంతరం ఒకవేళ ఎలాంటి చట్టబద్ధమైన అప్పులు కనుగొనబడినట్లయితే, వేలంలో సఫలీకృతులైన బిడ్డర్ మాత్రమే వారి యొక్క ఖర్చులు మరియు వ్యయ ప్రయాసలపైనే దీన్ని పరిష్కరించుకోవాల్సి ఉంటుంది.
18) సర్ఫేసీ యాక్ట్ నిర్దేశించిన షరతులు మరియు నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని షరతులకు అనుగుణంగా ఆస్తులను విక్రయించబడును. కాబట్టి బిడ్డర్లంతా వేలంలో పాల్గొనే ముందు బిడ్డను సమర్పించే ముందుగా విక్రయానికి సంబంధించిన షరతులు మరియు నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కోరడమైనది.

ఒకవేళ సందేహాలు ఉన్నట్లయితే, దయచేసి బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క సంబంధిత అధికారులను సంప్రదించాలి & ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీ లిమిటెడ్ యొక్క ఇ-మెయిల్ ఐడి: sarfaesi.bmwfs@bmw.in **sarfaesi.bmwfs@bmw.in & maulik.sharimali@auctiontiger.net**

తేదీ: 16.09.2023 — సం/-
ప్రదేశము: తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ — అధీకృత అధికారి

సైకో జగన్‌కు బుద్ధి చెబుతాం

విశాలాంధ్ర-నిడదవోలు: చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ, సీఎం జగన్ వైఖరికి నిరసనగా నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో నిడదవోలు టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు శుక్రవారం నిరాహారదీక్ష చేపట్టారు. శేషారావు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ భూపతిరాజు రవివర్మ, నియోజకవర్గ టీడీపీ మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి బుగ్గే శివ రామకృష్ణ శాస్త్రి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగన సూర్యారావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, ఉండ్రాజవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండల టీడీపీ అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ (శ్రీను), నిడదవోలు మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు కోరశిఖ చంద్రమౌళి, జుజ్జవరపు గోపాలకృష్ణ, నియోజవర్గంలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అభిమానులు, జనసేన నేతలు పాల్గొన్నారు.

టీడీపీతో కలిసి జనసేన పోరాటం

విశాలాంధ్ర-కపిలేశ్వరపురం: అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అదేశాలు మేరకే సీఎం జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ పాలనపై తెలుగుదేశం పార్టీతో కలసి సంయుక్తంగా పోరాటం చేస్తామని మండపేట నియోజక వర్గ జనసేన కోఆర్డనేటర్ వేగుళ్ల లీలా కృష్ణ అన్నారు. కపిలేశ్వరపురం మండలం వల్లూరు గ్రామంలో గల తన స్వగృహంలో వేగుళ్ళ లీలా కృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడారు. జిల్లా కార్యదర్శి ఉండమట్ల రామారావు, అబ్బులు, మండపేట రూరల్ అధ్యక్షుడు కుంచె ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు నామాల చంద్రరావు, కోరుమిల్లి సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, చింత శ్రీను, శేఖర్, సాకా నాగేంద్ర, వీరేంద్ర, రాజా, పి సతీష్, రవి పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన ఆనందోత్సవాలు

విశాలాంధ్ర-అమలాపురం: మెట్ల రమణబాబు స్వగృహంలో జరుగుతున్న రిలే దీక్షకు సంఘీభావం తెలిపిన జనసేన నేతలు. అందరం కలసిగట్టుగా పనిచేద్దాం. అమలాపురం నుంచి విజయం సాధిద్దాం అని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు, అల్లాడ స్వామినాయుడు, ఇసుకపట్ల రఘుబాబు, దేశంశెట్టి లక్ష్మీ నారాయణ, పరమట శ్యామ్, నల్లా శ్రీధర్, లింగోలు పండు, కంచిపల్లి అబ్బులు, ఏడిద శ్రీను, తదితరులు కేక్ కట్ చేసి అనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పెచెట్టి విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, అధికారి జయ వెంకట లక్ష్మి, మీనా కుమారి, నేతలు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-గొల్లప్రోలు: యువ ఇంజనీర్లు మోక్ష గుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో నడవాలని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు పేర్కొన్నారు. శుక్రవారం గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు గ్రామంలో ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ప్రిన్సిపాల్ రాజశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూ అనంతపురం మాజీ ఫౌండర్ ఆఫ్ వైస్ ఛాన్సలర్ మరియు ప్రస్తుత జేఎన్టీయూ కాకినాడ ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాస్ కుమార్ విచ్చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అనురాధ, డైరెక్టర్ అఖిలేష్, వివిధ బ్రాంచుల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పరుపుల పంపిణీ

విశాలాంధ్ర-కాకినాడ: రోటరీ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ కాలేజ్, హాస్టల్‌కు పరుపులను అందచేయడం పట్ల హాస్టల్ విద్యార్థినులు హర్షం వ్యక్తం చేసారు. చేబ్రోలు హాస్టల్‌లో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు గోపు కాశీ విశ్వనాథ్, కార్యదర్శి అరిగెల వేంకటేశ్వరరావు బాబీ, క్లబ్ సభ్యులు పోలిశెట్టి ఈశ్వరరావుల చేతుల మీదుగా శుక్రవారం హాస్టల్ విద్యార్థులను పరుపులను అందచేశారు. హాస్టల్, వార్డెన్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

సురక్ష కార్యక్రమంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-యుకొత్తపల్లి: నూతనంగా ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం పై ప్రజలకు అవగాహన అవసరమని నాగులపల్లి పిహెచ్‌సి వైద్యురాలు ఎస్ సౌజన్య అన్నారు. శుక్రవారం పొన్నాడ గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాల నందు వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు, పాఠశాల ఉపాధ్యాయులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం యొక్క లక్ష్యాలు, సేవలు అంశాలపై తెలిపారు. సురక్ష మొదటి దశలో వాలంటీర్లు అందరూ వారికి కేటాయించిన అన్ని గృహాలను సందర్శించి జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన కల్పించి ప్రచారం చేయాలని తెలిపారు. హెచ్‌ఈ కృష్ణారావు, ఆరోగ్య పరిరక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిద్ధి వినాయక చిత్రపటం బహుకరణ

విశాలాంధ్ర-ముమ్మిడివరం: హైదరాబాద్ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డులో నూతనంగా ప్రారంభోత్సవం కాబోతున్న అమలాపురం వారి విష్ణు శ్రీ హోటల్ వద్ద విష్ణు శ్రీ అధినేత మరియు బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్‌కి బీజేపీ యువమోర్చా సీనియర్ నాయకులు యనమదల వెంకటరమణ, కాపు సంక్షేమ సేన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి కనకాల దొరబాబు ఆయనకు అయినవిల్లి సిద్దివినాయకుడి చిత్రపటం బహూకరించారు. విష్ణుశ్రీ వ్యాపార అభివృద్ధికి అయినవిల్లి సిద్ధి వినాయకుడి ఆశీస్సులు వుండాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

చంద్రబాబు క్షేమం కోసం ముస్లింల ప్రార్థనలు

విశాలాంధ్ర-కొత్తపేట: స్థానిక కామిరెడ్డి పాలెంలో జామియా మసీద్‌లో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక దువా ప్రార్థనలో కొత్తపేట మాజీ శాసన సభ్యులు టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ బండారు సత్యానందరావు, జోనల్ 2 ఇంచార్జ్ మాదాలపు రవి, వాసిరెడ్డి రాంబాబు ముఖ్య అతిథితులుగా ప్రార్థనలో పాల్గొని చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో త్వరగా బెయిల్ మంజూరు అయ్యి ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంఠం శెట్టి శ్రీనివాసరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బండారు వెంకట సత్తిబాబు, కరటూరి నరసింహారావు, వై జగన్మోహన్, వీళ్ళ మారుతి ప్రసాద్, షేక్ రహంతుల్లా, షామ అబ్బు, ఎండి జహంగీర్, ఎండి మునీర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-అయినవిల్లి: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వీరవల్లిపాలెం సర్పంచ్ సలాది బుచ్చిరాజు అన్నారు. స్థానిక ముద్రగడ నాగయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినాయక చవితినాడు మట్టి వినాయకుని ప్రతిమలను పూజించాలి, తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ప్రచారం చేస్తూ విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను శుక్రవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు-మట్టివినాయకుడే ముద్దు, కలిగించం కలిగించం-పర్యావరణానికి హాని కలిగించం అని విద్యార్థులు నినాదాలు చేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ బుచ్చిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అడబాల సత్యనారాయణ, ఎంఈఓ పిచ్చెట్టి శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముద్రగడ సూర్యభవాని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు చైతన్యవంతులు కావాలి

విశాలాంధ్ర-సీతానగరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దుర్మార్గ పాలన పై ప్రజలు చైతన్య వంతులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని టీడీపీ, జనసేన రాజానగరం ఇంచార్జులు బొడ్డు వెంకటరమణ చౌదరి, బత్తుల బలరామకృష్ణ అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలో శుక్రవారం ఇరు పార్టీల ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు సామూహిక రిలే నిరాహారదీక్షలు చేశారు. దీనికి సీపీఐ ఎమ్ ఎల్ పార్టీ రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు పలివెల వీరబాబు తమ నాయకులతో మద్దతు పలికారు. వలవల రాజా, కన్వీనర్ విజయ్ శంకర్, బత్తుల వెంకటలక్ష్మి, పెందుర్తి అచ్చియా, కాండ్రు శేఖర్, కాండ్రు శ్రీనివాసరావు, గద్దె సురేష్, కృష్ణా చైతన్య, అవిస్వామి, సతీష్, మట్టా వెంకటేశ్వరరావు, చుండ్రు సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

ఆదరణ తట్టుకోలేకే అక్రమ కేసులు

విశాలాంధ్ర-తాళ్లపూడి: మచ్చలేని నాయుకుడు నారా చంద్రబాబు నాయుడు పై పెట్టిన కేసులు అన్ని ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి తన కక్ష సాధింపు కోసం పెట్టిన కేసులే నని ఎన్నికల నేపథ్యం లో ఓ ప్రక్క చంద్ర బాబు నాయుడు, మరో ప్రక్క యువ గళమ్ పేరుతో లోకేష్ చేపెట్టె సమావేశాలకు వస్తున్న జనాదరణ తట్టు కోలేకే ఈ అక్రమ కేసులని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. కొవ్వూరు నియోజక వర్గం తాళ్ళపూడి మండలం తాడిపూడి గ్రామం లో సీనియర్ నాయకులు నామ శ్రీరాములు, తెలుగు యువత అధ్యక్షులు నామా సురేంద్ర అద్వర్యం లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. పసలపూడి బోస్, చావా శ్రీను, భద్రం, సిద్ధంగా రాధ కృష్ణ, లక్ష్మణ్ మొఖామాటి యోహాను, కరుణాకర్, తిరుములశెట్టి సత్యనారాయణ తదితరులు రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు.

మసీదులో టీడీపీ దువా

విశాలాంధ్ర-అనపర్తి: ముస్లింలకు పవిత్ర దినమైన శుక్రవారం స్థానిక ఐఎల్టిడి వద్ద గల మసీదులో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దువా(ప్రార్ధన) నిర్వహించారు. ఇటీవల అవినీతి ఆరోపణలతో అరెస్ట్ అయిన చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని దువా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), పార్టీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి,దరియా, కర్రి వెంకటరామారెడ్డి,ఓగిరెడ్డి రాధ, పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

దళిత వ్యతిరేకతను నిరసిస్తూ బీఎస్పీ దీక్ష

విశాలాంధ్ర-నిడదవోలు: నిడదవోలు బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ వెన్నపు సుధాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో దళిత ఉద్యోగులపట్ల ,దళిత సమస్యలపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు జీ. శ్రీనివాసనాయుడు, వైసీపీ నాయకులు అవలంబిస్తున్న నిరంకుస వైఖరిని ఖండిస్తూ పెరవలి, ఉండ్రాజవరం మండల కేంద్రాలలో శనివారం ఒక్కరోజు నిరాహారదీక్ష చేస్తున్నామన్నారు. దళితుల పట్ల అధికారులు, వైసీపీ నాయకులు అవలంబిస్తున్న తీరును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బయ్యే మునేంద్ర, కన్వీనర్ బత్తిన ఆశీర్వాధం, నియోజకవర్గ ట్రెజరర్ మర్రి మహాలక్ష్మణుడు,బద్దా. పెరవలి మండలం అధ్యక్షులు బద్దా జాన్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తో వ్యవస్థలు సర్వనాశనం

విశాలాంధ్ర-దేవరపల్లి: వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చిన తర్వాత వ్యవస్థలన్నీ సర్వనాశనం చేశారని తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు దేవరపల్లిలో మద్దిపాటి వర్గీయుల మండల టిడిపి అధ్యక్షుడు ఆండ్రు అనిల్ ఆధ్వర్యంలో దేవరపల్లి సెంటర్లో రిలే నిరాహార దీక్ష శిబిరంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ నేతలను ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే వారి పైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన అన్నారు. దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆండ్రు అనిల్ పార్టీ నేతలు యాగంటి వెంకటేశ్వరరావు గద్దె వెంకట రామారావు ఉప్పులూరి రామారావు కంటిపూడి సుబ్బారావు పెనుమత్స సుబ్బరాజు కూచిపూడి చక్రవర్తి జమ్ముల సతీష్ వీలి శరత్ బాబు అమరావతి సురేష్ కాకర్ల సృజన నూతంగి దొరబాబు పాతూరి గిరిధర్ ఆచంట శేషారావు అక్కిన సుబ్బారావు కొండపల్లి దొరయ్య కాట్లు భీమరాజు బిక్కిన నాగరాజు కంటిపూడి నరసింహా తదితరులు పాల్గొన్నార

టీడీపీ నేతల అర్ధనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర-దేవరపల్లి: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టుకు నిరసనగా దేవరపల్లిలో నిరాహారదీక్ష శిబిరం వద్ద దేశం సీనియర్ నేతలు అర్ధనగ్న ప్రదర్శన చేసి తమ నిరసన తెలియజేశారు మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వర్గీయులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా దేశం సీనియర్ నేత మండల మాజీ అధ్యక్షుడు సుంకర దుర్గారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని అసహ్యం చేశారని విమర్శించారు. రెండో రోజు నిరాహార దీక్షలో మాజీ జెడ్పిటిసిలు కొయ్యలమూడి సుధారాణి కొట్టూరు అనంతలక్ష్మి ఉండవెల్లి రత్నకుమారి బాదంపూడి ఇందిర రాయుడు సూర్యకాంతం సబితి మంగళ్ పార్టీ నేతల కొయ్యలమూడి చినబాబుమేడిన సుధాకర్ చదలవాడ ప్రసాద్ ఇమ్మని సూర్యనారాయణ జేష్ట వెంకటేశ్వరరావు గోపాలపురం నియోజకవర్గం లో నపార్టీ నేతలు పాల్గొన్నార సాయంత్రం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు రెండో రోజు దీక్ష చేస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చే దీక్షను విరమింప చేశారు వీరికి సంఘీభావంగా జనసేన నాయకులు మద్దతు పలికాయి.

పీఓపీ వినాయక ప్రతిమలు నిషేధం

విశాలాంధ్ర-ఏలూరు: సుప్రీం కోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు లోబడి వినాయక విగ్రహాల తయారీ, నిమర్జనం కార్యక్రమాలు ఉండాలని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ వినాయక చతుర్ధి జరుపుకునేందుకు ముందస్తు చర్యలు, అవగాహన పై ఈ ప్రకటన విడుదల చేశారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నియమ నిబంధలను వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు తయారీ, అమ్మకాలు నిషేధం అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా తయారు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 100 విగ్రహాలు పైబడి తయారు చేసేవారు కచ్చితంగా రిజిస్ట్రేషన్ చేసుకుని, ట్రేడ్ లైసెన్స్ పొందాలన్నారు. అన్ని పంచాయతీల్లో, మున్సిపాలిటీలో పర్యావరణ విగ్రహాల తయారీ, వినియోగాలపై అధికారులతో సమావేశాలను ఏర్పాటుచేసి అవగాహన, చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ సెక్రెటరీలకు ముందుగానే తెలియజేసి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల ఏర్పాటును సాధ్యమైనంత వరకు నిరోధించాలన్నారు. మండప నిర్వాహకులు, ప్రజలు పర్యావరణ అనుకూల వినాయక చవితి ఏర్పాట్లు చేసుకుని ప్రకృతికి , పుడమి తల్లికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రెండో విడత పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: పేద ప్రజల కళ్ళల్లో ఆనందాలు నింపడం కోసం ముఖ్యమంత్రి జగన్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ వాటిలో భాగంగా అర్హత గల వారికి నూతన పెన్షన్లను పంపిణీ చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొయ్యలగూడెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గంజిమల రామారావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం రెండో విడత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో మొత్తం 450 మందికి నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయని వాటిని లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని రామారావు తెలిపారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గౌతమ్ రాజు, ఎంపీటీసీ సభ్యులు గంటా శ్రీనివాసరావు, ఘంటసాల సీనమ్మ, కోఆప్షన్ సభ్యులు షేక్ బాజీ, వార్డ్ మెంబర్ పులపల్లి రవికుమార్, జినిగి కిషోర్, వైసీపీ నేతలు, నూతన పింఛనర్లు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-గణపవరం: ప్రతి గర్భిణీ స్త్రీ పౌష్టికాహారం తీసుకోవాలని, వైయస్సార్ సంపూర్ణ పౌష్టికాహారం తినడం వలన మంచి ఆరోగ్యవంతమైన బిడ్డలు పుడతారని ఐసిడిఎస్ గణపవరం సెక్టర్ సూపర్వైజర్ పి తులసి అన్నారు.శుక్రవారం గణపవరం గ్రామపంచాయతీ పరిధిలో 5, 10 ,11 కేంద్రాలు కలిపి ఒక అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, లబ్ధిదారులను పిలిచి పౌష్టిక ఆహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. పౌష్టికాహారం తినడం వలన రక్తహీనత రాకుండా ఉంటుందని పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె సౌజన్య, ఎండి హసీనా బేగం, అడబాల శాంతి కుమారి, చెక్క సీతామహాలక్ష్మి, అంగన్వాడి ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలనే వాడదాం

విశాలాంధ్ర-భీమవరం టౌన్: మట్టి వినాయక విగ్రహాలనే వాడదం.. మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం అంటూ బర్డొలి స్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం శ్రీవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో నిర్వహించారు. ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి గంధం శ్రీదేవి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకల్లో మట్టి వినాయక విగ్రహాలనే వాడదమన్నారు. ప్లాస్టిక్ రహిత వేడుకలను జరుపుకుందామన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మట్టి విగ్రహాలపై విద్యార్థులకు పోటీలను నిర్వహించామని, గెలుపొందిన పద్మప్రియ, సునీత లకు బహుమతులను అందజేశామన్నారు.అనంతరం ర్యాలీ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమా మహేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులను పాటించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతులు కొబ్బరి సాగులో యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని విజయరాయి ఉద్యాన కేంద్రం పరిశోధకులు తిరుపతి రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యాన వన కొబ్బరి అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో రైతులకు కొబ్బరి సాగుపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొబ్బరి సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. చీడపీడల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. సూక్ష్మ పోషక దాతు లోపాలు లేకుండా చూడాలన్నారు. కొబ్బరి సాగులో అంతర పంటలు సాగు చేయడం లాభదాయకమన్నారు. రైతులందరూ సాగు విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోదుగు సునంద, ఉద్యాన అధికారి లఖ్ పతి, సిబిడి సాంకేతిక అధికారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీర్లు దేశ ప్రగతికి రూపశిల్పులు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం రూరల్: ఇంజనీర్లు దేశ ప్రగతికి రూపశిల్పులని ఏపీ నిట్ డీన్ అకడమిక్ డాక్టర్ టి.కురుమయ్య సూచించారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో సంస్థ ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద ఇంజనీర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి కురుమయ్య మాట్లాడుతూ దేశ భవిష్యత్తును రూపొందించడంలో ఇంజనీర్లు చేస్తున్న నిర్విరామ కృషి వెలకట్టలేనిదన్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాదిపతి డాక్టర్ వి.సందీప్, ఆచార్యులు డాక్టర్ టి.రమేష్, డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ రాముడు, డాక్టర్ తలారి రేష్మా, డాక్టర్ సుదర్శన దీప తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్‌లో ఇంజనీర్స్ డే

విశాలాంధ్ర-భీమవరం: అపర భగీరథుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మ దిన వేడుకలు, ఇంజనీర్స్ డేను డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎలక్ట్రల్ ఎస్ఇ డి.అహమ్మద్ మాట్లాడుతూ ఇంజనీర్ లేనిదే అభివృద్ధే లేదని మోక్షగుండం స్ఫూర్తితో విద్యార్థులు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలన్నారు. కళాశాల కార్యదర్శి గాదిరాజు బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అంజన్ కుమార్, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగ సాయి, లయన్స్ క్లబ్ సభ్యులు నందమూరి రాజేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.ప్రవీణ్, లైబ్రేరియన్ కె.శిరీష, విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-ఆకివీడు: విద్యార్థులు సెల్ ఫోన్ విషయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని. ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కేఎస్‌వీవీ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కరాటే విభాగంలో వివిధ బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించే కార్యక్రమం ఆయన పాల్గొన్నారు. అనంతరం కరాటి విద్యార్థులు ఆ విభాగానికి చెందిన ఉపాధ్యాయుడు శ్రీను ఆధ్వర్యంలో కరాటి ప్రదర్శన చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగీత్ మాధూర్‌ను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: గ్రూప్-1 పరీక్షల్లో ఉత్తీర్ణులై రాష్ట్రంలోని మొదటి 10 ర్యాంకుల్లో ఒకరిగా నిలిచి 2023లో డిప్యూటీ కలెక్టర్ గా నియమితులైన ఏలూరుకు చెందిన కానాల సంగీత్ మాధూర్‌ను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అభినందించారు.శుక్రవారం కానాల సంగీత్ మాధూర్ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరి ప్రజలకు సేవచేసే అవకాశం అందరికి కలగదని అటువంటి అవకాశం కలిగినందున ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మాధూర్ కు కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వారిని కలిసిన మాధూర్ వెంట వారి తండ్రి సీనియర్ న్యాయవాది కానాల రామకృష్ణారావు కూడా ఉన్నారు.

17 నుంచి విశ్వకర్మ పథకం అమలు

విశాలాంధ్ర-ఏలూరు: చేతి వృత్తుల వారి నైపుణ్యాన్ని పెంపొందించి వారి ఉత్పాదక సామర్థ్యాన్ని, ఉత్పత్తుల నాణ్య తను మెరుగుపరచి వారికి మార్కెట్ సదుపాయాన్ని విస్తృత పరిచే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి పి.యం. పథకాన్ని అమలులోనికి తీసుకు కానుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు పి. యేసుదాసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం క్రింద 18 సంవత్సరాలు నిండి, వారి పూర్వికుల నుండి కుటుంబ వృత్తిగా చేస్తున్న హస్తకళాకారులు అర్హులు. వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారులు, శిల్పకారులు, చర్మకారులు, తాపీ పనివారు, నాయి బ్రాహ్మణులు,రజకులు, దర్జీలు, బుట్టల తయారీ, బొమ్మల తయారీ మొదలైన వృత్తుల వారు ఈ పథకం క్రింద అర్హులు. వీరికి పి.యం. విశ్వకర్మ సర్టిఫికేట్, ఐ. డి కార్డ్ ఇవ్వబడతాయన్నారు. జిల్లాలోని అర్హులైన ఆర్టిజాన్లు అందరూ తమ సంబంధిత కామన్ సర్వీస్ సెంటర్లు (సి.యస్.సి), విలేజ్, వార్డు సచివాలయంలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసికొని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొనవలసినదిగా కోరడమైనదన్నారు.

రెండో కొనసాగుతున్న నిరసన దీక్ష

విశాలాంధ్ర-కైకలూరు: చంద్రబాబుని అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు పట్టణం లో కొనసాగుతున్న 2వ రోజు నిరసన దీక్షలు దీక్షలో పాల్గొన్న కలిదిండి మండల తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు వారికి సంఘీభావం తెలిపిన ముస్లిం సోదరులు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జానీ తెలిపారు. మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి సయ్యద్ బాషీద్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు గఫూర్ ఖాన్, మహమ్మద్ జహీర్, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు

విశాలాంధ్ర-వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సారథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందుతున్నాయని సర్పంచ్ గెద్దం భారతీ అన్నారు. మండలం లోని రాయకుదురు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పింఛన్లు మంజూరు చేసి వారి జీవితాల్లో ఆనందాన్ని చూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పోలిశెట్టి దాసు, విద్యా కమిటీ చైర్మన్ గుబ్బల సత్యనారాయణ, గెద్దం భాస్కరరావు, పోలిశెట్టి చంటి, షేక్ సత్తార్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-కైకలూరు: పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటటం అలవర్చుకోవాలని మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి షణ్ముఖరావు, జూనియర్ సివిల్ జడ్జి బి శ్రీనివాస్ అన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సూచన మేరకు స్థానిక కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణంలో ఆక్సిజన్ పెంపొందించవచ్చు అన్నారు. ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు. దీనిలో భాగంగా కోర్టు ప్రాంగణంలో పలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాదేం వీర వెంకట సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్ ఎస్ రాజు, జనరల్ సెక్రెటరీ బి లక్ష్మణరావు, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర శాస్త్రి, లేడీ రిప్రజెంటేటివ్ ఎండి రజి మున్ని, లైబ్రరీ సెక్రటరీ కె రమాదేవి, ఏపీపీ వద్లాని శ్రీరామచంద్రమూర్తి, న్యాయవాదులు మాడపాటి సత్యనారాయణ రాజు కట్టా శ్రీనివాసరావు ఏ రాంబాబు పి పవన్ కాంత్ డి శివప్రసాద్ పాల్గొన్నారు.

అక్కా, తమ్ముడు కనిపించడం లేదని ఫిర్యాదు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: మండలంలోని వేగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న అక్కాతమ్ముడు కనిపించడంలేదని జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్లో విద్యార్థుల తండ్రి వంగా అంజయ్య పిర్యాదు చేశారు. ఈ నెల పదవ తేదీన ఇద్దరూ స్కూల్ కు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికీ రాకపోవడంతో బంధువులు,స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఎస్సై ఆర్ మల్లికార్జున రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా కళాశాల స్వర్ణోత్సవాలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: స్థానిక ఛత్రపతి త్రి శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ప్రసాద్ బాబు తెలిపారు.శుక్రవారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరాన్ని స్వర్ణోత్సవ సంవత్సరంగా ప్రకటించడం జరిగిందని ఈ సంవత్సరం జరిగే ప్రతీ కార్యక్రమం స్వర్ణోత్సవాల భాగమేనని తెలిపారు. 49 సంవత్సరాల క్రితం విద్యా దాత మూర్తిరాజు దయా హృదయంతో ఈ కళాశాల స్థాపించారని అన్నారు.ఈ కళాశాల లో ఎన్నో వేల మంది విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.మంచి ఆశయంతో ఈ కళాశాల స్థాపించారని ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.కళాశాల సిపిడిసి కార్యదర్శి మొగల్లపు వెంకటేశ్వర రావు,కళాశాల సిబ్బంది డాక్టర్ జి.వి.లాల్,డాక్టర్ ఎం. మధు, సి. హెచ్.రమాదేవి, వి.హనుమంతరావు, కే.వి.శిరీష పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-గోకవరం: చంద్రబాబుకు మద్దతుగా కాకినాడ రోడ్లో బీసీల దీక్షా శిబిరం వద్ద గోకవరం మండలం గంగంపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు కసిరెడ్డి లోవరాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి సాధరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఒక అవకాశం ఇవ్వండి అంటే ప్రజలు నమ్మి జగన్ కు ఓట్లు వేస్తే రాష్ట్రాన్ని 30 సంవత్సరాల వెనక్కి తీసుకెళ్లరని అన్ని వర్గాల వారిని మోసం చేసి ప్రతిపక్షాల గొంతు సైతం నొక్కాలని అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని రాష్ట్రంలో ప్రతి ఒక్కరు స్పందించవలసిన అవసరం ఉందని ఈ సైకో జగన్ రెడ్డి పరిపాలన తొందరలోనే అంతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, డాక్టర్ పాలూరి బోసు బాబు, గోకవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సాలాపు నలమహారాజు, గోకవరం మండల బీసీ సెల్ అధ్యక్షులు రాయవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-ఉండ్రాజవరం: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిడదవోలు లో శనివారం నిర్వహించే పర్యటనను విజయ వంతం చేయాలని ఉండ్రాజవరం ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ నాలుగవ విడత వైయస్సార్ కాపు నేస్తం పథకాన్ని లబ్ధిదారులకు అందించేందుకు, ముఖ్యమంత్రి తొలిసారి నిడదవోలు నియోజకవర్గానికి చేరుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల నుండి వేలాదిగా వైయస్సార్సీపి కార్యకర్తలు, అభిమానులు, లబ్దిదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె ఓ ప్రకటనలో కోరారు.

మండల స్థాయిలో ఎస్జిఎఫ్ క్రీడా పోటీలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలో గల పువ్వాడ అచ్చమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్ జి ఎఫ్ క్రింద క్రీడా పోటీలను నిర్వహించారు. దీనికి ఎంపీపీ గుడ్రాల జ్యోత్స్న, సేవాదళ్ అధ్యక్షుడు డాక్టర్ బాబు, సర్పంచ్ కొండ్రపు ముత్యాలు ముఖ్య అతిథులుగా వచ్చి క్రిడలను ప్రారంభించగా ఎమ్ ఈ ఓ స్వామి నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాటశాల పి డి సింహాద్రి రావు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రింద 7 ఉన్నత పాఠశాలలో 14 నుండి 17 సవంత్సారాల వయస్సు గల బాలబాలికలకు 9 క్రీడా విభాగాలలో మండల స్థాయిలో పోటీలను నిర్వహించి వారిని నియోజకవర్గ స్థాయిలో సెప్టెంబర్ 21, 22న పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తామని అన్నారు. దీనిలో మండల నుండి 250 మంది క్రీడాకారులు పాల్గొనగా 64 మంది బాలురు ఎంపిక అయ్యారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏ ఓ గోపాల్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రైతు బరోసా చైర్మెన్ వలవల వెంకటరాజు, విజయ్ శంకర్, పి డిలు సుబ్రమణ్యం, మాలికర్జున్, వీరబాబు, దుర్గాప్రసాద్, శ్రీలక్ష్మి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రేష్ఠ ప్రవేశాల్లో ఏడుగురికి సీట్లు

విశాలాంధ్ర-గోపాలపురం: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తునకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య కొరకై రూపొందించిన శ్రేష్ఠ 2023 ప్రవేశ పరీక్షలలో గోపాలపురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల నుండి ఏడుగురు విద్యార్థులు వివిధ రాష్ట్రాలలో 9వ తరగతి, మరియు ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు సాధించినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ టి. ఉమాదేవి తెలిపారు. 9వ తరగతి నందు ఎం. సంజన సిఖిలే స్కూల్ నరసాపురం, డి. నీలిమ శ్రీ సత్య సాయి నవ్యశ్రీ పాఠశాల గుజరాత్, జే. రేష్మ, తెలవక్కపురం కేరళలోని కొల్లాయియం నందు , జి. అమూల్య నోబెల్ పబ్లిక్ స్కూల్ కేరళ నందు, అదేవిధంగా ఇంటర్ ఫస్టియర్ లో సిహెచ్. హాసిని స్ట్రీట్ ఫోర్డ్ పబ్లిక్ స్కూల్ కేరళ, కే. వినూత్న కమలం ఇంటర్నేషనల్ స్కూల్ తమిళనాడు, ఎం. కృషిక గాయత్రి మోడల్ స్కూల్ విజయనగరం నందు సీట్లు సాధించినట్లు ఆమె తెలిపారు. శ్రేష్ఠ ప్రవేశ పరీక్షలో తమ ప్రతిభను చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉమాదేవి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

గురుకుల పాఠశాల విద్యార్థినికి ఐఐటీలో సీటు

విశాలాంధ్ర-గోపాలపురం: విద్యకు పేదరికం అడ్డు రాదని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ టి. ఉమాదేవి తెలిపారు. శుక్రవారం స్థానిక బి.ఆర్ అంబేద్కర్ గురు కుల పాఠశాలలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాలికల విద్యావ్యక్తికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గురుకులాలను ఏర్పాటు చేసి విద్య పట్ల ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఇటీవల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో దేశవ్యాప్త ప్రవేశ పరీక్షలలో గోపాల పురం లోని తమ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థిని లింగం కుంట శిరీష జేఈఈ మెయిన్స్ లో ఉత్తీర్ణురాలైన నాగాలాండ్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనీరింగ్ లో అడ్మిషన్ పొందినట్లు ఆమె తెలిపారు. ఈ పోటీ పరీక్షలలో విశేష ప్రతిభ కనబరిచిన అనూష అను కళాశాల ప్రిన్సిపల్ టి ఉమాదేవి, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

నైపుణ్యాభివృద్ధితో మెరుగైన అవకాశాలు

విశాలాంధ్ర-రాజానగరం: యువతలో అంతర్లీనంగా దాగిన నైపుణ్యాలకు మరింత మెరుగు పెడితే మెండైన అవకాశాలు ఉన్నాయని ధృవ కోఫౌండర్ మరియు సిటివో అభయ్ ఏగూరు అన్నారు. మండలంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైన మేధా సాంకేతిక విద్యా ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంతరిక్షరంగంలో యువతకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. కళాశాల ఎండి కె.శశి కిరణ్ వర్మ మాట్లాడుతూ భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని తమ కళాశాలలో ఇంజనీర్ల దినోత్సావాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇటువంటి వేడుకలు భావి ఇంజనీర్ల ప్రగతికి వేదికలుగా నిలుస్తాయన్నారు. యువ పారిశ్రామిక వేత్తలు వంశీ,వినయ్,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పిఎంఎంఎస్ శర్మ, వివిధ శాఖల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ పరికరాల పరిశీలన

విశాలాంధ్ర-రాజానగరం: గత ప్రభుత్వంలో నైపుణ్యాభివృద్ధి(స్కిల్ డెవలప్మెంట్) పేరుతో విద్యార్థులకు అందించిన పరికరాలు (కంప్యూ టర్, లాప్ టాప్) పరికరాలు టీడీపీ నేతలు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ బొడ్డు వెంకట రమణ,కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు,తూర్పు గోదావరి జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కందుల బాబు రాయుడు,నియోజకవర్గ అబ్జర్వర్ ధూళిపూడి బాబి తదితరులు శుక్రవారం పరిశీలించారు.

భావ వ్యక్తీకరణతోనే కెరీర్

విశాలాంధ్ర-భీమవరం: భావ వ్యక్తీకరణతోనే నాగరికత పెరిగిందని, ప్రతి ఒక్కరూ భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించుకుని కెరీర్ లో దూసుకుపోవాలని సుందర్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.సుందరరావు అన్నారు. ఆర్.ఆర్.డి. ఎస్.ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కమ్యూ నికేషన్ నైపుణ్యాలతోనే విద్యార్థుల కెరీర్ ముడిపడి ఉందని భావ వ్యక్తీకరణ నైపు ణ్యాలను ఎప్పటికప్పుడు మదింపు చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు.

ఏలూరు మెడికల్ కాలేజీ ప్రారంభం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలను శుక్రవారం వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ లాంఛనంగా ప్రారంభించారు. విజయనగరం గాజులరేగలో ముఖ్యమంత్రి జగన్ వైద్య కళాశాలను ప్రారంభించి అక్కడినుంచే ఏలూరుతోపాటు మరో మూడు మెడికల్ కళాశాలలను వర్చువల్గా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎప్పుడూ విద్యా, వైద్యం రెండు విషయాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడమే కాకుండా నాడు-నేడు పేరిట విద్యా, వైద్య రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చారన్నారు. ఏలూరులో వైద్య కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా మంచి మౌలిక సదుపాయాలు కల్పించి ఈ కళాశాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోలవరం, జంగారెడ్డిగూడెం, చింతలపూడి మారుమూల ప్రాంతాల్లో ప్రజలు అత్యవసర వైద్యానికి రాజమండ్రి, విజయవాడ ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చేదని అయితే ఏలూరులో వైద్య భోదనాసుపత్రి రావడం ద్వారా ఈ ప్రాంత ప్రజల కు మెరుగైన వైద్యం అందించేందుకు మార్గం ఏర్పడిందన్నారు. ఏలూరు వైద్య కళాశాలలో 150 సీట్లు కలిగియుండగా, ఈ కళాశాల నిర్మాణానికి రూ. 525 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. ఏలూరు జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏలూరు వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసన సభ్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని), ఏలూరు పార్లమెంటు సభ్యులు కోటగిరి శ్రీధర్ ఆవిష్కరించారు. అనంతరం ఏలూరు వైద్య కళాశాల ప్రారంభానికి చిహ్నంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, ఏలూరు నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు, యుడా చైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరీబలరాం, నగర డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేశి శ్రీనివాస్, స్థానిక కార్పోరేటర్ యర్రంశెట్టి సుమన్, వడ్డీ కార్పోరేషన్ చైర్మన్ గాయత్రి సంతోషి, ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, మున్సిపల్ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయకుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శశిధర్, ఆర్ఎంఓ శ్రీనివాసరావు,ఎపిఎం ఎస్ఐడిసి పర్యవేక్షక ఇంజనీరు డి. బాలరాం రెడ్డి, ఈఈ యు. రాజబాబు, ఏలూరు తహశీల్దార్ బి. సోమశేఖర్, పలువురు కార్పోరేటర్లు, పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులకు న్యాయ సేవల పథకం

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం రూరల్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు నల్సా వారి "అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ సేవల పథకం, 2015" ద్వారా ఈ ఉచిత వైద్య సేవల శిబిరాన్ని నిర్వహిస్తున్నా మని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత తెలిపారు.శుక్రవారం జాతీయ హరిత ట్రిబ్యునల్ వారి ఆదేశానుసారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత పట్టణంలోని పలు రీసైక్లింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆ ప్రదేశాలలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం మరియు భద్రతా అవసరాలను గుర్తించి నేడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు రాజమహేంద్రవరం పురపాలక సంఘం వారి సహకారంతో ఉచిత వైద్య సేవల శిబిరం నిర్వహించారు. మన పరిసరాలను, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు ప్రమాదకర పరిస్థితులలో పని చేస్తుంటారని, వారి సంక్షేమం కోసం ఈ వైద్య సేవల శిబిరం ఏర్పాటు చేశామన్నారు. కార్మిక సోదర సోదరీమణులందారు ఈ సేవలను వినియోగించుకోవాలని, విషపూరిత వాయువులు, అపాయకర పరిస్థితుల నడుమ పని చేస్తున్నారు కాబట్టి వారందరూ భద్రతా ప్రమాణాలను పాటించాలని కోరారు. ఈ వైద్య పరీక్షల ఆధారంగా కళ్ళజోళ్ళ అవసరం ఉన్న వారికి అవి తయారు చేయించి అతిత్వరలో అందజేస్తామని తెలిపారు. అనారోగ్యంగా ఉన్న వారికి వైద్య నిపుణుల సూచనల మేరకు అవసవమైన సహకారాన్ని అందజేస్తామని ఆమె తెలిపారు. పారిశుద్ధ్య రంగంలో పనిచేసే కార్మికుల వారికి ఎటువంటి న్యాయ సమస్యలున్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి సమస్యలను పరిష్కరించు కోవాలని కార్యదర్శి ప్రత్యూష కుమారి తెలిపారు. ఈ వైద్య సేవల శిబిరం నందు ఎం.హెచ్.ఓ డా. వినూత్న పర్యవేక్షణలో రక్తపోటు, మధుమేహం వంటి సాధారణ పరీక్షలతో పాటు హాజరైన కార్మికులందరికి(వేస్ట్ పిక్కర్స్) కంటి పరీక్షలు జరిగాయి. కార్మికులకు ఏప్రన్లు, గ్లోవ్స్, మస్కూలు, బూట్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఇతర అధికారులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు వంద మంది వేస్ట్ పిక్కర్స్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఈ.సి. స్పెషలిస్ట్ జె.ఎస్.ఆర్. అన్నమయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ పి.ఎల్.గణపతి కుమార్, డా. పి.దిలీప్ కృష్ణ, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ శ్రీమతి. పి. భాగ్యశ్రీ, ఆర్.ఎం.సి. డివైన్ గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తయారీలో శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024 తయారీకి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో ఎన్నికలు, రెవిన్యూ అంశాలుపై ఇఆర్ఓలు, తహశీల్దార్లులతో జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణకు సంబంధించి చేర్పులు , మార్పులు, సమోదు, ఇంటింటి సర్వే, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, పంపిణీ తదితర వాటి పై సమీక్ష చేశారు. రాజకీయ పార్టీల సమా వేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలు పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. పొలిటికల్ పార్టీల నుండి అందిన ఫిర్యాదులు ఎప్పటి కప్పుడు వారికి సమాధానం పూర్తి స్థాయిలో అందజేయాలన్నారు. రాజకీయ పార్టీల సమావేశంలో నివేదికలను కూడా అందజేయ్యాలన్నారు. ఇంటింటి సర్వే లో ఓటరుగా నమోదు కాని వారిగా గుర్తించి ఓటరు నమోదుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మూడవ దశ రీ సర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. మండలాలు వారీగా జరుగుతున్న గ్రామాలు ప్రగతిని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇనాం, అసైన్డ్ ల్యాండ్ లు సర్వే పూర్తయిన వెంటనే వెరిఫికేషన్ కోసం రికార్డులు సకాలంలో జిల్లా జాయింటు కలెక్టరు కార్యాలయానికి పంపాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్, ఇ-డివిజనల్ పోస్టులకు ఆన్లైన్ పరీక్షలు శనివారం, డేటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టులకు ఆన్లైన్ పరీక్షలను ఈ నెల 17వ తేదీ ఆదివారం నాడు భీమవరం బి.వి.రాజు ఇంజినీరింగ్ కళాశాల నందు నిర్వహించుటకు ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. సంబంధిత అభ్యర్థులు ఆయా తేదీలలో పరీక్షలకు హాజరు కావలసిందిగా తెలియజేశామన్నారు. పరీక్ష నిర్వహణకు సమర్థవంతమైన అధికారులను నియమించామన్నారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు.

ఈ సమావేశంలో నరసాపురం నియోజక వర్గం ఇర్వో, జిల్లా రెవిన్యూ అధికారి కె కృష్ణవేణి, భీమవరం నియోజక వర్గం ఇర్వో, ఆర్డీవో దాసిరాజు, పాలకొల్లు నియోజక వర్గం ఇర్వో, డియల్డివో కెసిహెచ్ అప్పారావు, ఉండి నియోజక వర్గం ఇర్వో, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, తణుకు నియోజకవర్గం ఇర్వో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇర్వో, జిల్లా హార్టికల్చరు అధికారి ఏ దుర్గేశ్, ఆచంట నియోజక వర్గం ఇర్వో, డ్వామా పిడి యస్టివి రాజేశ్వర రావు, జిల్లా సర్వే అధికారి కె జాషువా, తహశీల్దార్లు, ఎలక్షన్లు, సర్వే డిప్యూటీ తహశీల్దార్లు , తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయి గ్రీవెన్స్లో 29 వినతుల స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: ఉద్యోగుల గ్రీవెన్స్ దే సందర్భంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉద్యోగినులు ఎదుర్కొంటున్న ఆయా సమస్యల పరిష్కారం కోసం అందజేసిన వినతులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తో కలసి స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం ప్రత్యేక ఎంప్లాయి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగులు అందించిన వినతులపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ నిబంధనలమేరకు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నుంచి ఎంప్లాయి గ్రీవెన్స్ కు 29 వినతులు అందాయి. ఉద్యోగుల స్పందన అర్జీలకు నాణ్యమైనపరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, కలెక్టర్ పరిపాలనాధికారి రమాదేవి పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు తక్షణమే పూర్తి చేయాలి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రాధాన్యతా భవనాల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలనీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ప్రాధాన్యతా భవనాల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో జెడ్పి చైర్ పర్సన్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను గ్రామాలలోని ప్రజల వద్దకు తీసుకువెళ్లేందుకు గ్రామ/వార్డ్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్ లకు స్వంత భవనాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వీటిని నిర్దేశించిన సమయంలోగా నిర్మాణాలను పూర్తి చేసి భవనాలను వినియోగంలోకి తీసుకురావలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను 15 లోగా పూర్తి చేయవలసిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారని, కలెక్టర్ ఆదేశాల ననుసరించి గ్రామ సచివాల యాలు, రైతు భరోసా కేంద్రాలు, వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్ ల భవనాల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అనంతరం ఇంజనీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏలూరు ఆర్డీఓ ఎన్ .ఎస్ కె. ఖాజావలి, డి ఎల్ డి ఓ రమణ, పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీర్లు, కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతినిధులు, ప్రభృతులు పాల్గొన్నారు.

జగన్ కి ఓటమి భయం

విశాలాంధ్ర-భీమవరం: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా భీమవరంలో టిడిపి శ్రేణులు శుక్రవారం రిలేనిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్ కి ఓటమి భాయమని తెలిసి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. గత 40 ఏళు గా తెలుగు ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబుపై జగన్ అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బర్రె నెహ్రూ, బొడ్డు రేవతి మోహన్, రేవు వెంకన్న , వేండ్ర శ్రీనివాస్, గంట త్రిమూర్తులు, కోళ్ల నాగబాబు, మాదాసు కనకదుర్గ, ఎండి షబీనా, బి.పద్మ, గందం రాదా, నసీమా బేగం, బొడ్డు మోహన్, వేగేశ్న సుబ్బరాజు, సతివాడ శ్రీనివాస్, బస్వాని పోతురాజు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిరసనల్లో బాగంగా పలు దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో చంద్రబాబు ఆరోగ్యం కోసం ప్రార్థనలు, పూజలు చేశారు.

వైద్య కళాశాలల ప్రారంభం హర్షణీయం

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్రంలో ఏలూరుతోపాటు మరో నాలుగు ప్రాంతాల్లో వైద్య కళాశాలలు ప్రారంభించుకోవడం హర్షదాయకమని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ అన్నారు.శుక్రవారం ఏలూరు వైద్య కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జెడ్పి చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుతో కలిసి యంపి కోటగిరి శ్రీధర్ పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అవకాశమున్నా వైద్య కళాశాలలను ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి జగన్ వైద్యరంగం అభివృద్ధికి నాలుగడులు ముందుకు వేశారన్నారు. ఏలూరులో వైద్య కళాశాల ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి ఏలూరు ప్రజల తరపున ఎంపీ కోటగిరి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ నేతల ఆధ్వర్యంలో రిలే దీక్షలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడమే కాకుండా ఆయనకు రిమాండ్ విధించడానికి నిరసిస్తూ టీడీపీ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శుక్రవారంతో 4వ రోజు కు చేరుకున్నాయి. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలో మాజీ జెడ్పిటిసి శీలం రామచంద్రరావు, ఎలికే ప్రసాద్, ఆరేపల్లి నరసింహం మూర్తి, ఆలపాటి దుర్గా రామ ప్రసాద్, దూదిపాల వెంకటరమణ, పాతూరి రామచంద్రరావు, పంబి సత్యనారాయణ, యంత్ర పాటి శ్రీనివాస్ , పులపాకుల సూర్య చంద్రరావు, ఉండ్రాజు వరపు శ్రీనివాస్ రావు, కుక్కల సీతారామరాజు, పిల్లి సూరిబాబు కూర్చున్నారు.సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, తడికమళ్ళ గోపాలరావు, సాయిల సత్యనారాయణ, కుక్కల మాధవరావు, తూటికుంట రాము,ఉండపల్లి చంద్రరావు, రాగానే రామకృష్ణ, గొల్లమందల శ్రీనివాస్, కుర్రి అప్పారావు, రాగానే శ్రీనివాస్ దీక్షలో పాల్గొన్న వారికి పూల దండలు వేసి ప్రారంభించారు.జనసేన పార్టీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ మేకా ఈశ్వరయ్య సంఘీభావం తెలిపారు.

ప్రతి పేదవాడికి మంచి వైద్యం

విశాలాంధ్ర- కొయ్యలగూడెం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం ద్వారా ప్రతి పేదవానికి మంచి వైద్యం అందుతుందని కొయ్యలగూడెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గంజిమల రామారావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రజల ఆరోగ్య విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రతి ఒక్కరూ తమ ప్రాంతాలకు వచ్చే వైద్యులకు సహకరించి తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని ఆయన తెలిపారు. బయ్యన గూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి విజయ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్స్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. ఎవరికైనా ఆరోగ్యపరంగా ఎటువంటి సమస్యలు ఉన్నా వైద్యులకు నేరుగా తెలియజేసి తమ ఆరోగ్య సమస్యను తెలియజేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందజేస్తారనితెలిపారు. ఎంపీడీవో బేబీ శ్రీలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, కొయ్యలగూడెం, బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు దారుణం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: చంద్రబాబుని పైశాచికంగానే అరెస్టు చేశారని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. చంద్ర బాబును అరెస్టు చేయడంతో పోల వరం నియోజకవర్గం స్థాయిలో కొయ్యలగూడెం పట్టణంలో కొయ్యలగూడెం మండల పట్టణ అనుబంధ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక దీక్ష శిబిరం మూడవ రోజుకు చేరుకోవడంతో కుక్కునూరు, వేలేరుపాడు, మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు దీక్షా శిబిరంలో శుక్రవారం కూర్చున్నారు. కుక్కునూరు, వేలూరుపాడు, మండలాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజినీర్స్ డే

విశాలాంధ్ర-తణుకు: ఇంజనీర్స్ డే సందర్భంగా శుక్రవారం తణుకు పురపాలక సంఘం నందు సేవలు అందిస్తున్న ఇంజనీర్స్ డి ఈ ఈశ్వర్ రెడ్డి ,ఏ ఈ రామ కిశోర్, శిరిషాలకు తణుకు స్వర్ణా లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ వావిలాల సరళా దేవి ఆధ్వర్యంలో వారిని శాలువాలతో, పూలదండలతో,సన్మానించి జ్ఞాపికలు అందచేసి వారిని గౌరవించారు.ఈసందర్భంగా సరళా దేవి మాట్లాడుతూ ఇంజనీర్స్ డే గురించి,మెక్ష గుండం విశ్వేశ్వరయ్య గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం స్వర్ణ ,మైత్రి లెన్స్ క్లబ్స్ ద్వారా వినాయకుడి మట్టి ప్రతిమలను ఉచితంగా అందచేసి పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఈకార్యక్రమం నిర్వహించారు. లైన్ లీడర్స్ లయన్ కె.పద్మావతి ,ఏ.బాలాజీ, ఎస్. వి సతీష్ బాబు,జి.గోపి ,ఏ. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన మున్సిపల్ కమిషనర్ కె. టి సుధాకర్ కి సరళా దేవి కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులను అవకాశాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-తణుకు: వైసీపీ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి డిగ్రీ పూర్తయిన తరువాత ఉద్యోగాలు పొందే విధంగా అనేక స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు, ఇంటర్న్షిప్లు ప్రవేశపెట్టారని ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలనిఅన్నారు.స్థానిక చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్ మేళా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. అనంతరం కళాశాల స్వయం ప్రతిపత్తి కోసం తయారుచేసిన నివేదికను మంత్రి కారుమూరి ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో 25 కంపెనీలకు చెందిన హెచ్ ఆర్ లు పాల్గొన్నారు. తణుకు ఎస్ఆర్సి పరిధిలోని 21 కళాశాలల నుండి 2006 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో 550 మంది విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. మరో 450 మంది అభ్యర్థులను తదుపరి మౌఖిక పరీక్షకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ డా.అనిల్ కుమార్, ఉన్నత కళాశాల విద్యా ప్రాంతీయ సంచాలకులు డా.సి హెచ్ కృష్ణ (రిటైర్డ్), ఎకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డా.సి హెచ్ తులసి (ఏజిఒ), డా. కవిత, ఆర్ ఎస్ ఎం బొపాల్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా?

విశాలాంధ్ర-తాడికొండ : ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నిడుముక్కల గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. గ్రామ దళితవాడలోని నూతక్కి పేరమ్మ, దావల యోహానమ్మ, నందూరి దేవరాణి కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వ పథకాల గురించి ఆరా తీశారు. గ్రామంలో వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయి. వైద్యులు అందుబాటులో ఉంటున్నారా ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయంటూ వాకబ్ చేశారు. ఈ నెల 30న గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే అక్కడ చూయించుకోవా లని విజ్ఞప్తి చేశారు. గ్రామ సమస్యలపై వాకప్ చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అత్తోట దీప్తి, తహశీల్దార్ ఫణీంద్ర, సర్పంచ్ మాదాసు రత్నకుమారి, యేసురత్నం, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.